అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people


## గని పనులను వేగవంతం చేయాలి

- తాడిచర్ల ఓసీ-2ను సందర్శించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ
- సింగరేణి కీలక ప్రాజెక్టును క్షుణ్ణంగా పరిశీలించిన పార్లమెంట్ సభ్యులు
- గడువులోగా ఉత్పత్తి ప్రారంభించేలా మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలని ఆదేశం
- ఎంపీని శాలువాతో ఘనంగా సత్కరించిన భూపాలపల్లి ఏరియా జీఎం రాజేశ్వర్ రెడ్డి
- గని ప్రారంభంతో స్థానిక యువతకు ఉపాధి, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఊతం

03



ఆదివారం 12, జూలై 2026 సంపుటి :03 సంచిక :146 పేజీలు :05 వెల ₹5

# సాగునీటికి ప్రాధాన్యం



రైతుల పంటలకు సరిపడా నీరందించే దిశగా కృషి

డీబీఎం- 38 కాలువలోకి 'దేవాదుల' నీటి విడుదలకు ఆమోదం

రామప్ప నుంచి నీరు ఇచ్చేందుకు రూ.46 కోట్లు మంజూరు

44,700 ఎకరాలకు ఏడాది పొడవునా అందనున్న సాగునీరు

సాగు నీటి రంగంలో భూపాలపల్లి నియోజకవర్గం గతంలో నిర్లక్ష్యానికి గురైంది. ఈ నేపథ్యంలో తాను సాగునీటి వసతికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న. రైతులకు సరిపడా నీటిని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న. ఈ క్రమంలో కీలకమైన కొన్ని పనులకు ప్రభుత్వం నుంచి నిధులు సాధించడం జరిగింది. వీటిలో ముఖ్యమైనది ఎస్సారెస్పీ డీబీఎం-38 కాలువ ద్వారా దేవాదుల ప్రాజెక్టు నీటిని ఆయకట్టుకు అందించటం. ఇందుకోసం ప్రభుత్వం రూ.46 కోట్లు మంజూరు చేసింది. తద్వారా డీబీఎం-38 కెనాల్ పరిధిలోని సుమారు 44,700 ఎకరాల ఆయకట్టుకు దేవాదుల నీరు అందనుంది. అలాగే భీంగణపురం, గణపురం చెరువుల కింద ఉన్న నిర్దేశిత ఆయకట్టుకు నీటి సరఫరా కోసం కాలువలకు సిమెంట్ లైనింగ్ చేసేందుకు రూ.63 కోట్లు మంజూరయ్యాయి. వీటితో పాటు చిట్యాల మండలంలోని జూకల్ గ్రామం వద్ద చలివాగులో చెక్ డ్యాం నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరైనట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చెప్పారు. ఈ నిధులతో త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే సత్యనారాయణరావు శనివారం 'అక్షరదర్బార్' ప్రతినిధితో మాట్లాడారు. ఏమన్నారంటే ఆయన మాటల్లో.. – అక్షరదర్బార్, హనుమకొండ

- భీంగణపురం, గణపురం చెరువుల కాలువల లైనింగ్ కు రూ.63 కోట్లు
- జూకల్ గ్రామం చెక్ డ్యామ్ నిర్మాణం కోసం రూ.5 కోట్లు
- త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టేందుకు సన్నాహాలు
- 'అక్షరదర్బార్'తో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

04

## మూడు విడతల్లో భూ రీ-సర్వే

- 2027 మార్చి నాటికి ప్రక్రియ పూర్తి కావాలి
- భూ భారతి విజయవంతమైన అమలుకు రీ-సర్వేనే కీలకం
- లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.60 చెల్లింపు
- సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొంగులేటి

02






## నిర్లక్ష్యం సహించేది లేదు

- జూలై 14లోపు 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలి
- తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి
- ఐఎస్ఆర్ ప్రక్రియపై కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

02

## కనెక్టివిటీతో గ్రామాలకు మహర్దశ

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- రేగొండ మండలంలో రూ.2.50 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభం
- ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ

03





# ఎస్ఐఆర్ ను పరిశీలించిన బొద్దిరెడ్డి

## ఓటర్ల జాబితా సవరణపై బూత్ స్థాయి అధికారులతో సమీక్ష

అక్షరదర్బార్, హనుమకొండ: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, ఏ ఒక్కరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్‌కు చెందిన మొత్తం 9 పోలింగ్ బూత్‌లను ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఓటర్ల జాబితాలో కొత్త పేర్ల నమోదు, తప్పుల సవరణ, పేర్ల తొలగింపునకు సంబంధించిన 'సర్' ఫారమ్స్ నింపుదల ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి బూత్ వద్ద బీఎల్ఓ, బీఎల్ఎలతో బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటర్ల వివరాల నమోదులో ఎలాంటి తప్పులు దొర్లకుండా దరఖాస్తు ఫారమ్‌లను సక్రమంగా నింపాలని కార్యకర్తలకు, నిర్వాహకులకు దిశానిర్దేశం చేశారు. ఈ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో, బాధ్యతాయుతంగా చేపట్టాలని ఆయన కోరారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి మనోహర్, నియోజక వర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్టు..
- నగదు, సెల్‌ఫోన్లు, బైక్‌లు స్వాధీనం

నర్సంపేట, అక్షరదర్బార్ : నర్సంపేటలోని గ్రీన్ రిసార్ట్స్‌లోని ఓ గదిలో పేకాట ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. తనిఖీలు చేపట్టగా గదిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై అరుణ్ కుమార్ వివరాల ప్రకారం పట్టుబడిన వారిలో ఖానాపురం మండల కేంద్రానికి చెందిన తమ్మిశెట్టి సురేష్, వీరమనేని సాగర్, శాకమూరి వెంకటేశ్వరరావు, వాంకుడోతు భద్రు, జాటోతు రమేష్ అలాగే నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వాపురం గ్రామ నివాసి వేముల కృష్ణారెడ్డి ఉన్నారు.వారి వద్ద నుంచి రూ.**12,091** నగదు, ఆరు సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై జూద నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

# మూడు విడతల్లో భూ రీ-సర్వే

- 2027 మార్చి నాటికి ప్రక్రియ పూర్తి కావాలి
- భూ భారతి విజయవంతమైన అమలుకు రీ-సర్వేనే కీలకం
- లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.60 చెల్లింపు
- సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి




అక్షరదర్బార్, హనుమకొండ: భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హన్మకొండ జిల్లా కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

### రైతుల భూములకు పూర్తి భద్రతే ప్రభుత్వ లక్ష్యం

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేక పోయామని తెలిపారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

### మూడు విడతల్లో భూ రీ-సర్వే పూర్తికావాలి

భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాలపరిమితి మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం. తొలి విడత ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టాం. వేతనం రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 కలిపి మొత్తం రూ.60 అందజేస్తాం. విధుల్లో చేరని వారి లైసెన్సులు రద్దు చేస్తాం. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలి. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని అన్నారు.

### నవంబర్ లోపు తొలి విడత రీ-సర్వే

రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గుతాయన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏడీఎస్ ఎల్ ఆర్ నూర్సింగ్, డిప్యూటీ ఇన్ స్పెక్టర్ ఆఫ్ సర్వే సారంగపాణి, రాజనర్సయ్య, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం సహించేది లేదు

- జూలై 14లోపు 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలి
- తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి
- ఐఎస్ఆర్ ప్రక్రియపై కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



అక్షరదర్బార్, హనుమకొండ: ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని, ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం సహించేది లేదని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి స్పష్టం చేశారు. శనివారం హనుమకొండ పట్టణంలోని గాంధీనగర్, అశోక్ కాలనీ, గోకుల్ నగర్, లష్కర్ సింగారం, లష్కర్ బజార్ తదితర ప్రాంతాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఎస్ఐఆర్ నమోదు ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులతో (బీఎల్ఓలు) మాట్లాడిన కలెక్టర్, ఫారముల స్వీకరణ, వాటి డిజిటలైజేషన్ పురోగతి, పెండింగ్ వివరాలను స్వయంగా పరిశీలించారు. లష్కర్ బజార్ పరిధిలో డిజిటలైజేషన్ పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో సంబంధిత బీఎల్ఓను మందలించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులను తప్పనిసరిగా పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ నెల 14వ తేదీలోపు ఎస్ఐఆర్ నమోదు ఫారాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రోజు అందిన దరఖాస్తులను అదే రోజు డిజిటలైజ్ చేసి పెండింగ్ లేకుండా చూడాలని, పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని సూచించారు. డిజిటలైజేషన్ శాతం తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను జిల్లా స్థాయి అధికారులు స్వయంగా సందర్శించి ప్రతిరోజూ సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించి లక్ష్య సాధనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగులు, ఐకేపీ ఏపీఎంలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఓఏలు, రిసోర్స్ పర్సన్ల సేవలను వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. సంబంధిత సిబ్బంది బీఎల్ఓలకు పూర్తిస్థాయిలో సహకరించి ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు ఓటు హక్కును కోల్పోకూడదని, ప్రతి అర్హ ఓటరిని గుర్తించి, వారి దరఖాస్తులను సకాలంలో స్వీకరించి డిజిటలైజేషన్ పూర్తి చేయడం మనందరి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ విధానం రద్దు చేసే వరకు

# నోటిఫికేషన్లు నిలిపేయాలి

- భీమ్ మిషన్ ఐడియాలజీ డిమాండ్



అక్షరదర్బార్, హన్మకొండ: ఆశాస్త్రీయమైన రోస్టర్ విధానం రద్దు చేసే వరకు ప్రభుత్వం విడుదల చేసే ఉద్యోగ, విద్య, ప్రమోషన్ల నోటిఫికేషన్లు వెంటనే నిలిపి వేయాలని భీమ్ మిషన్ ఐడియాలజీ (బీఎంఐ) రాష్ట్ర అధ్యక్షుడు దామల్ల సర్వయ్య డిమాండ్ చేశారు. శనివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కాన్ఫరెన్స్ హాల్ లో భీమ్ మిషన్ ఐడియాలజీ (బీఎంఐ) హనుమకొండ జిల్లా కన్వీనర్ దండు మోహన్ అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ, రోస్టర్ విధానంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్వయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మాలలు చేసిన కృషికి కృతజ్ఞత మరిచి పోయి, రోస్టర్ విధానంతో తడిగుడ్డతో మాలల గొంతు కోస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని భూ స్థాపితం చేయాలని కంకణం కట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా అశాస్త్రీయమైన ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో చేశారని మండిపడ్డారు. రిటైర్డ్ సీనియర్ ఇంజనీర్ తంబళ్ల చిట్టిబాబు మాట్లాడుతూ.. ఆర్టికల్ 341(2) ప్రకారం షెడ్యూల్డ్ కులాలను చేర్పులు మార్పులు చేసే అధికారం పార్లమెంట్ చట్టం ద్వార మాత్రమే అధికారం ఉంటుందన్నారు. రాష్ట్రాలకు ఎలాంటి అధికారం లేదని స్పష్టం చేశారు. రిటైర్డు డీఎస్పీ దామెర నర్సయ్య మాట్లాడుతూ రోస్టర్ పేరుతో మాలలకు అన్యాయం చేయాలనీ చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. అవసరమైతే.. న్యాయస్థానాలను ఆశ్రయిస్తామన్నారు. సీనియర్ జర్నలిస్టు కంకణాల సంతోష్ మాట్లాడుతూ.. భిక్షమెత్తుకుంటే హక్కులు పొందలేదని, పోరాడి హక్కులు సాధించుకోవాలన్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని అవసరమైతే మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు డాక్టర్ పుచ్చ లక్ష్మీనారాయణ, డీఏవో కునమల్ల అనురాధ, ప్రొఫెసర్ వై వెంకయ్య డిపార్ట్మెంట్ ఆఫ్ జూయలాజీ హెడ్ కేయూ, కొత్త రవి హన్మకొండ బార్ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రటరీ, రిటైర్డ్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కూరాకుల భారతీ, డాక్టర్ శేషగిరి, రిటైర్డ్ ఎస్ఈ ముడిదెల శంకర్, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ బండి అశోక్, మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబూరావు, మాల జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్, మాల సంఘాల జేఏసీ కన్వీనర్ పోనుగంటి లక్ష్మీనారాయణ, సురాశి విక్రమ్, జిల్లా నాయకులు అంకేశ్వరపు రామచందర్, పనికల శ్రీనివాస్, దండ్రి సదానందం, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గని పనులను వేగవంతం చేయాలి

- తాడిచర్ల ఓసీ-2ను సందర్శించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ
- సింగరేణి కీలక ప్రాజెక్టును క్షుణ్ణంగా పరిశీలించిన పార్లమెంట్ సభ్యులు
- గడువులోగా ఉత్పత్తి ప్రారంభించేలా మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలని ఆదేశం
- ఎంపీని శాలువాతో ఘనంగా సత్కరించిన భూపాలపల్లి ఏరియా జీఎం రాజేశ్వర్ రెడ్డి
- గని ప్రారంభంతో స్థానిక యువతకు ఉపాధి, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఊతం



అక్షరదర్బార్, మల్హార్: ఇటీవల సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్)కు కేటాయించబడిన ప్రతిష్టాత్మక తాడిచెర్ల ఓసీ-2 ఉపరితల బొగ్గు గనిని శనివారం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ సందర్శించారు. ప్రాజెక్టు ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, గని అభివృద్ధి పనులు, భూసేకరణ పరిస్థితులు, రవాణా మార్గాలు, మౌలిక సదుపాయాలు, భారీ యంత్ర సామగ్రి ఏర్పాటు వంటి కీలక అంశాలపై సింగరేణి ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు.

### అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎంపీ

ఈ సందర్భంగా ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. తాడిచెర్ల ఓసీ-2 గని సింగరేణి సంస్థకు ఎంతో కీలకమైన ప్రాజెక్టు అని పేర్కొన్నారు. ఈ గనిని వీలైనంత త్వరగా ఉత్పత్తిలోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. గని ప్రారంభానికి అవసరమైన మెటీరియల్, భారీ యంత్రాలు (మిషనరీ), రహదారులు, విద్యుత్, నీటి సరఫరా, కార్యాలయాలు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గని అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, నిర్ణయించిన గడువులోగా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ గని ప్రారంభం ద్వారా సింగరేణి బొగ్గు ఉత్పత్తి పెరగడమే కాకుండా, స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఎంతో ఊతం లభించడం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### గని ప్రాజెక్టు వివరాలను వివరించిన జీఎం..

అంతకుముందు భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఎంపీ గడ్డం వంశీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం గని ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను, చేపట్టాల్సిన పనులు, ప్రస్తుతం జరుగుతున్న ఏర్పాట్లు, భవిష్యత్ కార్యాచరణను ఎంపీకి మ్యాప్ ద్వారా వివరించారు.

### సమష్టి కృషితో త్వరలోనే ఉత్పత్తి.. జీఎం రాజేశ్వర్ రెడ్డి

ఈ సమీక్షలో భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. తాడిచెర్ల ఓసీ-2 గనిని నిర్ణీత సమయంలో ప్రారంభించేందుకు సింగరేణి యాజమాన్యం అన్ని విధాలుగా చర్యలు చేపడుతోందని తెలిపారు. గనికి అవసరమైన యంత్ర సామగ్రి, సాంకేతిక వనరులు, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అన్ని రకాల ప్రభుత్వ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేశామని చెప్పారు. గనిని త్వరలోనే ఉత్పత్తిలోకి తీసుకురావడానికి అధికారులు, సిబ్బంది అందరూ సమిష్టిగా కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన, సమీక్షా కార్యక్రమంలో ఏరియా ఇంచార్జ్ ఎస్ఓ టు జీఎం కృష్ణ ప్రసాద్, సర్వే అధికారి శైలేంద్ర కుమార్, ఎస్టేట్ అధికారి బబుల్ రాజ్, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, ఇతర సింగరేణి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కనెక్టివిటీతో

# గ్రామాలకు మహర్దశ

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- రేగొండ మండలంలో రూ.2.50 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభం
- ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ


అక్షరదర్బార్, రేగొండ: రేగొండ మండలంలోని పలు గ్రామాల్లో సుమారు రూ.2.50 కోట్ల వ్యయంతో నూతనంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శనివారం ప్రారంభించి, ప్రజలకు అంకితం చేశారు. రూపిరెడ్డిపల్లి, పోచంపల్లి, మడతపల్లి, పొనగండ్ల, గుడిపల్లి, పెద్దపల్లి, గడిపల్లి, రేగొండ, రావులపల్లి, జూబ్లీ నగర్ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో కొత్తగా నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఆయన ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. అలాగే దమ్మన్నపేట గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ ప్రహరీ గోడను కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు.

### రూ.2.50 కోట్ల 'ఉపాధి' నిధులతో పనులు

ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ.. రేగొండ మండలంలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ అంతర్గత రహదారులు, డ్రైనేజీల నిర్మాణం కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రత్యేక శ్రద్ధ వహించి, సుమారు రూ.2.50 కోట్ల నిధులను మంజూరు చేయించినట్లు ఆయన వివరించారు.

### రోడ్ల కనెక్టివిటీతోనే గ్రామాలకు..

గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సరైన రహదారులు, మెరుగైన రోడ్డు కనెక్టివిటీ ఉన్నప్పుడే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ స్థలాలు, ఆస్తుల పరిరక్షణకు గాను గ్రామపంచాయతీలకు ప్రహరీ గోడల నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద గ్రామంలోనూ తాగునీరు, రోడ్లు, మురుగునీటి పారుదల వంటి సకల మౌలిక వసతుల కల్పనకు తాను నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.



# సాగునీటికి ప్రాధాన్యం

## రైతుల పంటలకు సరిపడా నీరందించే దిశగా కృషి

- డీబీఎం- 38 కాలువలోకి 'దేవాదుల' నీటి విడుదలకు ఆమోదం
- రామప్ప నుంచి నీరు ఇచ్చేందుకు రూ.46 కోట్లు మంజూరు
- 44,700 ఎకరాలకు ఏడాది పొడవునా అందనున్న సాగునీరు
- భీంగణపురం, గణపురం చెరువుల కాలువల లైనింగ్ కు రూ.63 కోట్లు
- జూకల్ గ్రామం చెక్ డ్యామ్ నిర్మాణం కోసం రూ.5 కోట్లు
- త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టేందుకు సన్నాహాలు
- 'అక్షరదర్బార్'తో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

అక్షరదర్బార్, హనుమకొండ : సాగు నీటి రంగంలో భూపాలపల్లి నియోజకవర్గం గతంలో నిర్లక్ష్యానికి గురైంది. ఈ నేపథ్యంలో తాను సాగునీటి వసతికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న. రైతులకు సరిపడా నీటిని అందుబాటులోకి తీసు కురావడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న. ఈ క్రమంలో కీలకమైన కొన్ని పనులకు ప్రభుత్వం నుంచి నిధులు సాధించడం జరిగింది. వీటిలో ముఖ్యమైనది ఎస్సారెస్పీ డీబీఎం- 38 కాలువ ద్వారా దేవాదుల ప్రాజెక్టు నీటిని ఆయకట్టుకు అందించటం. ఇందుకోసం ప్రభుత్వం రూ.46 కోట్లు మంజూరు చేసింది. తద్వారా డీబీఎం-38 కెనాల్ పరిధిలోని సుమారు 44,700 ఎకరాల ఆయక ట్టుకు దేవాదుల నీరు అందనుంది. అలాగే భీంగణపురం, గణపురం చెరువుల కింద ఉన్న నిర్దేశిత ఆయకట్టుకు నీటి సరఫరా కోసం కాలువలకు సిమెంట్ లైనింగ్ చేసేందుకు రూ.63 కోట్లు మంజూరయ్యాయి. వీటితో పాటు చిట్యాల మండలంలోని జూకల్ గ్రామం వద్ద చలివాగులో చెక్ డ్యాం నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరైనట్లు భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చెప్పారు. ఈ నిధులతో త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే సత్యనారాయణరావు శనివారం 'అక్ష రదర్బార్' ప్రతినిధితో మాట్లాడారు. ఏమన్నారంటే ఆయన మాటల్లో..

### ఎస్సారెస్పీ ఆయకట్టుకు 'దేవాదుల' నీరు

భూపాలపల్లి నియోజకవర్గంలోని ఎస్సారెస్పీ డీబీఎం- 38 కెనాల్ పరిధిలో గల ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. ప్రతి సంవత్సరం ఎస్సారెస్పీ నీరందక రైతులు నష్టపో తున్నారు. దీంతో తాను శాసనసభకు ఎన్నికైనప్పటి నుంచి డీబీఎం- 38 కాలువ పరిధిలోని ఆయకట్టుకు సరిపడ నీరు అందించే ప్రయత్నాలు మొదలు పెట్టాను. ఇందులో భాగంగా తొలుత రామప్ప నుంచి చెరువు నుంచి లిఫ్ట్ ద్వారా డీబీఎం- 38 కాలువ ద్వారా ఆయకట్టుకు దేవాదుల నీటిని ఇచ్చేందుకు ఏడాది క్రితం ఒక ప్రతిపాద నను పరిశీలించడం జరిగింది. అయితే డీబీఎం- 38 కాలువ పరిధిలోని ఆయకట్టు ఎస్సారెస్పీది కావటం వల్ల



దీనికి దేవాదుల ప్రాజెక్టు నీరిచ్చేందుకు సాంకేతికంగా అభ్యంతరాలు ఎదుర య్యాయి. ఈ నేపథ్యంలో దేవాదుల ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఇవ్వాలని నిర్ణయించిన ఆయకట్టులో జనగామ, పాలకుర్తి, స్టేషన్ గణపురం, పరకాల తదితర నియోజకవర్గాల్లో సుమారు 63 వేల ఎకరాలు సాగు కాకుండా వెంచర్లు రియల్ ఎస్టేట్, వెంచర్లతో పాటు బిల్డింగ్స్ నిర్మాణం జరిగింది. దీన్ని గుర్తించి దేవాదుల ప్రాజెక్టు నిర్దేశిత ఆయకట్టు నుంచి 63 వేల ఎక రాలను తొలగించి దాని స్థానంలో డీబీఎం- 38 కాలువ పరిధిలోని 44,700 ఎకరాలను చేర్పించడం జరిగింది. అంతేకాదు రామప్ప చెరువు నుంచి మొదట అనుకున్నట్లు కాకుండా తాజాగా పెద్ద మొత్తంలో ఖర్చు అవసరం లేకుండా పైపులైన్ ద్వారా రూ.46 కోట్లతో డీబీఎం- 38 కాలువలోకి దేవాదుల నీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తద్వారా డీబీఎం- 38 కాలువ పరిధిలో గల గోరికొత్త పల్లి, రేగొండ, చిట్యాల, టేకుమట్ల మండలాల్లోని 44,700 ఎకరాల ఎస్సారెస్పీ ఆయకట్టుకు సాగునీరు అందనుంది. రెండు కాదు మూడు పంటలు పండే అవకాశం ఉంది. ఏడాదిలో 365 రోజులపాటు డీబీఎం-38 కాలువ ద్వారా నీటి సరఫరా జరగనుంది. మంజూరైన రూ.46 కోట్లతో త్వరలో పనులు మొదలైతయి.

### జూకల్ వద్ద చెక్ డ్యామ్

చిట్యాల మండలంలోని జూకల్ గ్రామ వద్ద చలివాగులో చెక్ డ్యామ్ నిర్మాణం కోసం అడ్డంకులు తొలగిపోయాయి. సుమారు 600 ఎకరాలకు సాగు నీరందించే ఈ చెక్ డ్యామ్ నిర్మాణ పనులు ఇన్నాళ్లు కొన్ని కారణాలవల్ల పెండింగ్ లో పడిపోయాయి. తాను ప్రత్యేక చొరవ తీసుకొని జూకల్ వద్ద చెక్ డ్యామ్ నిర్మాణం కోసం ఆటంకా లను క్లియర్ చేయడం జరిగింది. ఈ చెక్ డ్యామ్ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో త్వరలోనే చెక్ డ్యామ్ నిర్మాణ పనులు ప్రారంభం కాగలవు. దేవాదుల నీటిని డీబీఎం- 38 కాలువ ద్వారా ఎస్సారెస్పీ ఆయకట్టుకు నీరు అందించటం, భీంగణపురం, గణపసముద్రం చెరువుల కాలువల లైనింగ్, జూకల్ చెక్ డ్యామ్ నిర్మాణ పనులను అత్యంత ముఖ్యమై నవిగా భావిస్తున్న.

### కాలువల లైనింగ్ కు లైనింగ్

భూపాలపల్లి మండలంలోని భీంగణపురం చెరువు, గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు పరిధిలో గల ఆయకట్టుకు సాగునీటి సరఫరా మెరుగు కోసం కాలువలను ఆధునీకరిం చేందుకు ప్రభుత్వం రూ.63 కోట్లు మంజూరు చేసింది. భీంగణపురం చెరువు కింది కాలువలను సిమెంట్ తో లైనింగ్ చేసేందుకు రూ.32 కోట్లు, గణ పసముద్రం చెరువు కింది కాలువలను లైనింగ్ చేసేందుకు రూ.31 కోట్లు సాంక్షన్ చేసింది. త్వరలోనే టెండర్ల ప్రక్రియ నిర్వహించి ఈ రెండు చెరువుల కింద కాలువల లైనింగ్ పనులు చేపట్టేందుకు సాగునీటి శాఖ సన్నాహాలు చేస్తుంది. కాలువల లైనింగ్ చేయడం ద్వారా ఈ చెరువుల కింద పూర్తిస్థాయి ఆయకట్టుకు ఆటంకాలు లేకుండా సాగునీరు అందగలదు.

---




## పీడీఎస్ బియ్యం స్వాధీనం

### అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేస్తే కఠిన చర్యలు.. జిల్లా ఎస్పీ

అక్షరదర్బార్, మొగుళ్లపల్లి: ప్రభుత్వం పేద ప్రజలకు పంపిణీ చేసే పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన ఒక వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి, బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు జిల్లా సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసు బృందం శనివారం ప్రత్యేక తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీల్లో భాగంగా మొగుళ్లపల్లి మండలం అకినపల్లి గ్రామానికి చెందిన గౌరిశెట్టి కృష్ణమూర్తి అనే వ్యక్తి తన కిరాణా దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 6 నుండి 7 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు గుర్తించారు. వెంటనే స్పందించిన సీసీఎస్ బృందం సదరు దుకాణంపై దాడి చేసి అక్రమ బియ్యాన్ని స్వాధీనం చేసుకుంది. తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నిందితుడిని, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ ఘటనపై మొగుళ్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## వైభవంగా చతుర్ద వార్షిక బ్రహ్మోత్సవాలు

### శ్రీనివాస నామాలతో మార్మోగిన జంగాలపల్లి శ్రీనివాస స్వామి దేవాలయం



అక్షర దర్బార్ , ములుగు: ములుగు మండలం జంగాలపల్లి గ్రామంలో ఈనెల తొమ్మిదవ తారీకు గురువారం నుండి 11 వ తారీకు శనివారం వరకు మూడు రోజులుగా శ్రీ శ్రీనివాస స్వామి దేవాలయం జంగాలపల్లి నందు చతుర్ద వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయని కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గురువారం ఉదయం నుండి ఆరాధన కార్యక్ర మాలు అంకురారోపణము, యాగశాల ప్రవేశము, హోమము, పూర్ణాహుతి మంగళ శాసనము, అనం తరము శుక్రవారం ధ్వజ కుంభ ఆరాధనము, వైనతేయ హోమం, ధ్వజారోహణము, సామూహిక అష్టలక్ష్మి కుంకుమ పూజలు, నిర్వహించామని, శనివారం నిత్యారాధన మహా పూర్ణాహుతి, చక్రతీ ర్థము, శాంతి కల్యాణము, శ్రీ పుష్ప యాగము మొదలగు కార్యక్రమాలు పురోహితులు ఆనంద్ , రఘు ల సమక్షంలో నిర్వహించి భక్తులకు అన్నప్ర సాద వితరణ చేశామని అన్నారు. గత మూడు రోజుల నుండి ఈ కార్యక్రమాలు నిర్వహించడానికి సహాయపడిన దాతలకు వచ్చిన భక్తులకు గ్రామస్తు లకు కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నీ సౌకర్యాలు ఏర్పాటు చేశామని ప్రతి సంవత్సరం శ్రీనివాస స్వామి గుడికి సంబంధించిన ఏ కార్యక్ర మమైనా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆ దేవుడు ఆశీస్సులు గ్రామ ప్రజల పైన ఎల్లప్పుడూ ఉండాలని వారు అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వినయ్ కుమార్, జంగాలపల్లి సర్పంచ్ ముడతనపల్లి మోహన్, మాజీ సర్పంచ్ శ్రీధర్ మామిడాల మోహన్ రెడ్డి ,జున్నుతుల సుమన్ రెడ్డి, ఆవుల సాంబయ్య,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.